RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 431 | 24 శుక్రవారం జూలై 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ప్రధాన్ రాజీనామాను బీఆర్ఎస్ ఎందుకు

# డిమాండ్ చేయడం లేదు?

: రేవంత్ రెడ్డి

- ఫిర్యాదు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్
- తప్పుడు ఫిర్యాదు అయితే లోపల వేయిస్తానని హెచ్చరిక
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ డిమాండ్ చేయడం లేదని విమర్శ



తనకు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయంటూ వస్తున్న ఆరోపణలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన ఆయన, తనపై వస్తున్న ఆరోపణలపై దమ్ముంటే ఫిర్యాదు చేయాలని సవాల్ విసిరారు. ఒకవేళ అది తప్పుడు ఫిర్యాదు అని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తన ఓటు బదిలీ కోసం నిబంధనల ప్రకారం ఇప్పటికే కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓట్లను తొలగించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, అప్పటి జీహెచ్ఎంసీ కమిషనర్‌పై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఓటర్ల జాబితా సవరణ పూర్తయిందని, ప్రక్షాళన నెపంతో ఓట్లు గల్లంతు కాకుండా ఉండేందుకు బీఎల్ఓలను నియమించినట్లు వివరించారు. ఓట్లు లేకపోతే ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఎలా అందుతాయని ఆయన ప్రశ్నించారు. హైడ్రా పనితీరుపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. ఈ సంస్థ ఇప్పటికే అనేక అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకుందని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా గాలికొదిలేశారని విమర్శించారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి కారణంగానే కేసీఆర్ గతంలో హరీశ్ రావును కొంతకాలం మంత్రి పదవికి దూరంగా ఉంచారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటర్మీడియట్ ఫలితాల వెల్లడిలో జరిగిన తప్పిదాల వల్ల 27 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్లోబరీనా సంస్థ వ్యవహారంలో కేటీఆర్ తన నిజాయతీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మరణాలకు కారణమైన కేటీఆర్, ఇప్పటికైనా బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని ఆయన నిలదీశారు.



## తెలంగాణ: 5 జిల్లాలకు ఎల్లో అలెర్ట్..

# నేడు భారీ వర్షాలు

తెలంగాణలో వర్షాలు మళ్లీ ఊపందుకోనున్నాయి. రాష్ట్రంలోని పలు చోట్ల గురువారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని ఐదు జిల్లాలకు 'ఎల్లో అలర్ట్' జారీ చేస్తూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో నేడు అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వీటితో పాటు జులై 28 వరకు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు. అయితే, ఒకవైపు వర్ష సూచనలు ఉన్నప్పటికీ, రాష్ట్రంలోని 24 జిల్లాల్లో ఇప్పటికీ లోటు వర్షపాతం నమోదవ్వడం గమనార్హం. గతంలో రంగారెడ్డి జిల్లా నందిగామలో 5.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. తాజా హెచ్చరికల నేపథ్యంలో, పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు, ప్రయాణికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని హెచ్చరించారు.

## ప్రతి వర్షపు చుక్కనూ కాపాడుకుందాం

: మంత్రి పొన్నం ప్రభాకర్



ఎల్‌నినో ప్రభావం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణంలో తలెత్తిన ఈ మార్పుల దృష్ట్యా ప్రజలకు, రైతులకు నీటి ఎద్దడి రాకుండా అధికారులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఐఓసీ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం, తాగునీటి పరిస్థితులపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు. సమీక్ష సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో తాగునీటి కొరతతో పాటు పశువులకు గ్రాసం లభించక ఇబ్బందులు ఎదురయ్యే సూచనలు ఉన్నాయని అధికారులను హెచ్చరించారు. రాబోయే జూన్ నెల వరకు వర్షాలు పడే అవకాశం తక్కువగా ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని వెల్లడించారు. ఈ కరవు పరిస్థితులను తట్టుకోవాలంటే రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు వేసేలా అధికారులు వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పడిపోతున్న భూగర్భ జలమట్టాలను మళ్లీ పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందడుగు వేయాలని పొన్నం తెలిపారు. 'వీబీజీ రాంజీ' ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుని ప్రతి ఊరిలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల తవ్వకాలు చేపట్టాలని, పడిన ప్రతి వర్షపు బొట్టునూ వృథా కాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా, పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# నీట్‌ను రద్దు చేయాల్సిందే

: జంతర్ మంతర్ విద్యార్థుల ఆందోళనకు స్టాలిన్ మద్దతు



దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'నీట్' పరీక్షకు వ్యతిరేకంగా రోడ్డెక్కిన విద్యార్థుల పోరాటానికి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ అండగా నిలిచారు. ఆందోళన బాట పట్టిన యువతకు తన పూర్తి మద్దతు ప్రకటిస్తూ 'ఎక్స్' వేదికగా కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును త్రిశంకు స్వర్గంలో పడేసిన నీట్‌ను పూర్తిగా రద్దు చేయడమే ఈ సమస్యకు అసలైన పరిష్కారమని స్పష్టం చేశారు. "రాష్ట్రాల విద్యా విధానాలను గౌరవించండి.. నీట్‌కు వెంటనే స్వస్తి పలకండి" అని డిమాండ్ చేశారు. ఏ ప్రాతిపదికనైతే నీట్ పరీక్షను దేశంలోకి తీసుకొచ్చారో, ఆ ఆశయాలన్నింటినీ ఈ వ్యవస్థ పూర్తిగా నీరుగార్చిందని స్టాలిన్ ఆరోపించారు. సమాన విద్యా అవకాశాలు, పారదర్శకత, నాణ్యమైన విద్య అన్నవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, కేవలం వేల కోట్లు పిండుకునే కార్పొరేట్ కోచింగ్ సెంటర్ల ఆధిపత్యానికి నీట్ రెడ్ కార్పెట్ పరిచిందని మండిపడ్డారు. విద్యార్థులు వ్యక్తం చేస్తున్న తీవ్ర ఆవేదన ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని స్టాలిన్ వ్యాఖ్యానించారు. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల డాక్టర్ కలలను నీట్ తుంచేస్తోందని.. సామాజిక న్యాయం నిలబడాలన్నా, రాష్ట్రాల హక్కులు కాపాడబడాలన్నా నీట్ రద్దు అనివార్యమని తేల్చిచెప్పారు. ఇకనైనా కేంద్రం తన మొండివైఖరిని వీడాలని కోరుతూ, 'ధీుఅ చీజుజు, ౫ుజవ శ్రీబసవత్ం' నినాదంతో విద్యార్థుల వైపు నిలబడి పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## యువత భవిష్యత్తుకు హాని చేసిందే మీరు..

### ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ కౌంటర్



యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టబోమంటూ నీట్ పేపర్ లీక్‌పై స్పందించిన ప్రధాని మోదీ వ్యాఖ్యలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. దేశ యువత భవిష్యత్తుకు హాని చేసిందే మీరంటూ ఘాటు విమర్శలు గుప్పించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్' వేదికగా స్పందించిన లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్.. దేశ విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన వారిని రక్షించిందని పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయని రాహుల్ పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు ప్రభుత్వం బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, జంతర్‌మంతర్‌లో ఆందోళన చేసిన విద్యార్థులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్ పేపర్ లీక్ కేసుల్లో వేగవంతమైన విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని అంతకుముందు మోదీ ప్రకటించారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టబోమని పేర్కొన్నారు. మోదీ ప్రకటన వెలువడిన కాసేపటికే రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# విద్యార్థుల భవిష్యత్తుకే తొలి ప్రాధాన్యం..

## - అర్ధరాత్రి మోదీ వీడియో సందేశం



దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన పోటీ పరీక్షల పేపర్ లీకేజీ వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. ఈ అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టేందుకు ఉద్దేశించిన నూతన బిల్లుపై శుక్రవారం జరిగే కేంద్ర మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఆమోదం పొందిన వెంటనే ఈ బిల్లును అతి త్వరలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టంగా మారుస్తామని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి వెల్లువెత్తుతున్న ఆందోళనల నేపథ్యంలో ప్రధాని గురువారం అర్ధరాత్రి దాటాక ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. కేవలం 12 గంటల వ్యవధిలోనే ఈ సున్నితమైన అంశంపై ఆయన రెండుసార్లు ప్రకటనలు చేయడం గమనార్హం. పేపర్ లీకేజీలు అనేవి సాధారణమైన పొరపాట్లు కావని, అవి లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని, వారి తల్లిదండ్రుల నమ్మకాన్ని తీవ్రంగా దెబ్బతీసే ద్రోహమని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేరాలకు పాల్పడిన ప్రధాన నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి జైలుకు పంపించామని, విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు వివరించారు. విద్యార్థులు తమ అమూల్యమైన విద్యా సంవత్సరాన్ని నష్టపోకూడదనే ఉద్దేశంతోనే తక్షణమే ప్రత్యామ్నాయంగా తిరిగి పరీక్షలు నిర్వహించామని, అయితే అంతటితో తమ బాధ్యత పూర్తయినట్లు భావించడం లేదని స్పష్టం చేశారు. గత రెండున్నర నెలలుగా ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దేందుకు అనేక సంస్కరణలు చేపట్టామని, రాబోయే రోజుల్లో మరిన్ని కఠిన చర్యలు ఉంటాయని మోదీ హామీ ఇచ్చారు. నేడు జరగబోయే క్యాబినెట్ భేటీలో ముసాయిదా బిల్లుపై క్షుణ్ణంగా చర్చించి, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా సమగ్ర చట్టాన్ని తెస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని, ఇందులో ఎలాంటి ఉపేక్ష లేదని ఆ సందేశంలో ప్రధాని స్పష్టం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక · hyderabadestate.co.in



# జీవనశైలి మార్పులే సంతానలేమికి ప్రధాన కారణం

## డాక్టర్ జలగం కావ్య




హైదరాబాద్ స్టేట్ న్యూస్ ప్రతినిధి:భాస్కర్ హనుమకొండ.

ఎక్కడ ఇది ఏరియా హనుమకొండ సారీ వరల్డ్ ఐవిఎఫ్ డే' (జూలై 25) పురస్కరించుకుని హన్మకొండలోని ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో డాక్టర్ జలగం కావ్య మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో మారుతున్న జీవనశైలే సంతానలేమి సమస్యలకు ప్రధాన కారణమని తెలిపారు. జీవనశైలి & ఆహార మార్పులు: శారీరక శ్రమ తగ్గడం, సెడెంటరీ లైఫ్‌స్టైల్, పిజ్జాలు-బర్గర్లు వంటి జంక్ ఫుడ్ అలవాటు కావడం వల్ల పిల్లల్లో స్టామినా, పోషకాహార లోపం పెరుగుతున్నాయి. టీనేజ్ నుంచే జాగ్రత్తలు: ఫెర్టిలిటీ సమస్యలు కేవలం 35 ఏళ్లకే కాకుండా టీనేజ్ (15 ఏళ్ల) వయస్సు నుంచే ప్రారంభమవుతాయని, క్రమం లేని పీరియడ్స్, తీవ్రమైన నొప్పి, ౹ాజూణ వంటి సంకేతాలను ముందుగానే గమనించి గైనకాలజిస్ట్‌ను సంప్రదించాలని సూచించారు. హార్మోన్ల అసమతుల్యత: 24 గంటలు ఏసీ గదుల్లో ఉండటం, స్క్రీన్ టైమ్ (ఐపాడ్‌లు, టీవీలు) పెరగడం, ఆహార మార్పుల వల్ల చిన్న వయస్సులోనే (9 ఏళ్లకే) మెచ్యూర్ కావడం మరియు హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్ ఏర్పడుతున్నాయని చెప్పారు. సలహా: పిల్లలకు చిన్నప్పటి నుంచే సమతుల్య ఆహారం అందించాలని, మైదానాల్లో ఆటలాడటం మరియు ఎండలో తిరగడం అలవాటు చేయాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



హైదరాబాద్ ఎ స్టేట్ మద్దిరాల (ప్రతినిధి) మద్దిరాల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మద్దిరాల సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ ఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని స్టేషన్ ప్రాంగణంలో దాదాపు 50 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వీరన్నమాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మరియు కాలుష్య నివారణలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌ను హరిత వనంగా మార్చేందుకు ఈ రోజు 50 మొక్కలు నాటామని, రాబోయే రోజుల్లో మరిన్ని పర్యావరణ అనుకూల కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ వనమహోత్సవం కార్యక్రమంలో మద్దిరాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శ్రీనివాస్ చారి, హెడ్ కానిస్టేబుల్ సోమన్న రైటర్ వెంకన్న, సతీష్ నాగరాజు,సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి



హైదరాబాద్ ఎస్టేట్ దేవరకొండ ప్రతినిధి :-

కొండమల్లేపల్లి పట్టణంలో దోమల బెడద పెరుగుతోందని ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు గత రెండు నెలలుగా వీధి లైట్లు వెలగకపోవడం వర్షాకాలంలో దోమలు అధికమవడంతో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల ముప్పు ఉందని వెంటనే ఫాగింగ్ బ్లీచింగ్ చేపట్టి పారిశుద్ధ్య చర్యలు అమలు చేయాలని వార్డు సభ్యులు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎలిమినేటి సాయి బొడిగే శంకర్ గౌడ్ బూడిద మంజుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్లపై చెత్త చెదారం వేయకుండా శుభ్రపరచుకోవాలి

## సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి





కొండమల్లేపల్లి పట్టణలోని11 మరియు 12 వార్డులో వర్షపు నీరు నిలవకుండా రాకపోకలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా రోడ్లపై మట్టి పోసి డోజర్ సహాయంతో రోడ్లను చదును చేయడం జరిగింది సందర్భంగా సర్పంచ్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ఎలాంటి చెత్తచెదారం వేయకుండా రోడ్లను శుభ్రపరచుకోవాలి చెత్తాచెదారం ఉంటే గ్రామపంచాయతీ వాహనంలో వేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ వస్కుల స్వప్న - శ్రీను అందుగుల పూజా - వెంకటేష్ పర్వతం కొండల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# బద్రుక కళాశాలలో ఘనంగా 'ఆరంభ్2026' ఫ్రెషర్స్ డే వేడుకలు





హైదరాబాద్, జూలై 23: బద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ క్లాసిక్ గార్డెన్స్, సికింద్రాబాద్ లో 'ఆరంభ్2026' ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని దీపప్రజ్వలనతో ప్రారంభించి, ప్రార్థనా గీతం, అమృత బృందం ప్రదర్శించిన "వైకుంఠంలో విష్ణు రూపం" నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మోహన్ కుమార్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, కళాశాల విద్యా సంప్రదాయాలు,నైతిక విలువలను విద్యార్థులు అవలంబించుకోవాలని వివరించారు. కళాశాల డైరెక్టర్ జనరల్ ప్రొ. ఎస్. అభిరామ కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు సాధారణ విజయాలతో సంతృప్తి చెందకుండా అత్యున్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం చెప్పిన "చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం కాదు మన లక్ష్యం ఎప్పుడు పెద్దదిగా ఉండాలని " అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, గొప్ప కలలు కనాలని పిలుపునిచ్చారు. కళాశాల గౌరవ కార్యదర్శి శ్రీ శ్రీకిషన్ బద్రుక మాట్లాడుతూ నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కళాశాల విలువలను పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథి బద్రుక కళాశాల 1996 బ్యాచ్ పూర్వ విద్యార్థి, శ్రీ శ్రీనివాస డెయిరీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ అమిత్ షా మాట్లాడుతూ తన వ్యాపార ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. కష్టపడి పనిచేయడం, నాణ్యత, క్రమశిక్షణ, నవీన ఆలోచనలు, మార్పులకు అనుగుణంగా ముందుకు సాగడం విజయానికి మూలమని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు యుగంలో నిరంతర అభ్యాసం, నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన వాణిజ్యశాఖ అధ్యక్షులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఓఎస్‌డీ టు వైస్ ఛాన్సలర్, శాతవాహన విశ్వవిద్యాలయం, డా.డి. హరికాంత్ మాట్లాడుతూ వాణిజ్య విద్య ప్రాధాన్యాన్ని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం పెరుగుతున్నప్పటికీ, విద్యార్థులు నైతిక విలువలు, నిజాయితీ పరమైన ఆలోచనలు , సృజనాత్మక నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, మానవ విలువలకు పెంపొందించుకోవాలని సూచించారు,చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ, డేటా అనలిటిక్స్, సివిల్ సర్వీసెస్, వ్యాపార రంగం వంటి అనేక కెరీర్ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం చివరలో విద్యార్థి వ్యవహారాల వైస్ ప్రిన్సిపాల్ డా. పి. వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ మితేష్ కడాకియ, అధ్యాపకులు, విద్యార్థులు మరియు నూతన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'బాధ్యత రహిత బిజెపి పాలన పై కాక్రోచ్ ల నిరసన ప్రదర్శనలు'



హైదరాబాద్, జూలై 23: విద్యార్థులు, యువకులు, కుటుంబాలు, ప్రతిపక్ష పార్టీలు విద్యావ్యవస్థలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా జంతర్మంతర్లో వేలల్లో, లక్షల్లో గత ఐదు రోజులుగా ప్రదర్శనలు జరుగుతున్నాయని సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి యాదవ్, సమాజ్వాది ఉద్యమ రాష్ట్ర నాయకులు శ్రీరాముల శ్రీనివాస్ తెలిపారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పేపర్ లీక్ లకు వ్యతిరేకంగా కేంద్ర విద్యా మంత్రి రాజీనామా చేయాలని దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. బాధ్యత రైత బిజెపి పాలన భారత ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కాక్రోచ్ ల పిలుపుమేరకు కదిలిన కుటుంబాలు బిజెపి పాలకులకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. సోనం వాంగ్చుక్ 26 రోజులుగా సాగుతున్న నిరాహార దీక్ష భారత దేశ ఆత్మను కదిలించింది. ఈరోజు యువకులు, విద్యార్థులు దేశంలోని పలు ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు కొనసాగిస్తున్నారు. పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా నిరసనలో పాల్గొనడం గొప్ప పరిణామంగా సమాజ్వాది పార్టీ భావిస్తుశీది.

విద్యార్థులపై లాటి చార్జీలు, టియర్ గ్యాస్ షెల్స్ తోపాటు పెల్లెట్ గన్నులను ఉపయోగించి ప్రభుత్వం క్రూరత్వాన్ని పాల్పడింది. ఆడబిడ్డల బట్టలను కూడా చింపడం అనేది ప్రభుత్వం సలిపిన అనాగరిక క్రూర చర్యగా భావిస్తున్నాం. బిజెపి పాలన కచ్చితంగా విద్యార్థి, యువజన వ్యతిరేక పాలనగా ప్రజలు భావిస్తున్నారు.

ప్రతిపక్ష పార్టీల జాతీయ నాయకులను పోలీసుల ద్వారా తీవ్రంగా అవమానించినారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవుల ను అప్రజాస్వామికంగా అరెస్టు చేయడం సమాజ్వాది పార్టీ ఖండిస్తుంది.

జంతర్ మంతర్ లో జరుగుతున్న నిరసనలలో పాల్గొనడానికి విద్యార్థులు యువకులు, కుటుంబ సభ్యులతో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి వచ్చి భాగం పంచుకోవడం ప్రభుత్వానికి వణుకు పుట్టిస్తుంది. ముఖ్యంగా ఢిల్లీ వీధుల్లో లక్షలలో పాల్గొనడం చరిత్ర ఆత్మకమైనది. బిజెపి వద్ద మిగిలింది గర్వంతో కూడిన బాధ్యతరాహిత్యమే.

కాక్రోచ్ ల ఆధ్వర్యంలో ఇదేవిధంగా నిరసన ప్రదర్శనలు కొనసాగితే బిజెపి నీ ఒంటరి చేయడం ఖాయమే. వారి కుట్రలు కుతంత్రాల పాలన ఇంకెన్నాళ్లు కొనసాగదు. అప్రజాస్వామిక, బాధ్యతారాహిత్య బిజెపి ప్రభుత్వం పై జరుగుతున్న భారత విద్యార్థుల, యువకుల ఉద్యమాన్ని సమాజ్వాది పార్టీ పూర్తిగా మద్దతిస్తుంది. విద్యావ్యవస్థలో అక్రమ వ్యాపార ధోరణులకు వ్యతిరేకంగా నిరంతరం సమాజ్వాది పార్టీ మద్దతు తెలుపుతుందని వారు అన్నారు.

# రాహుల్ అరెస్టుకు నిరసనగా ఎమ్మెల్యే బాలు నాయక్ ధర్నా

## రాహుల్ గాంధీ మద్దతుగా దేవరకొండలో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం

## కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



హైదరాబాద్ ఎస్టేట్ దేవరకొండ ప్రతినిధి:-

దేవరకొండ బస్టాండ్ ఎదురుగా నిరసనగా ధర్నా కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఎమ్మెల్యే బాలు నాయక్ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ పై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక దురదృష్టకర సంఘటన అని అన్నారు ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుడికి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసే హక్కు ఉందని ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు రాహుల్ గాంధీ పై జరిగిన దాడి ఒక్క వ్యక్తిపై జరిగిన దాడి కాదు రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారునెహ్రూగాంధీ కుటుంబం దేశ స్వాతంత్ర్యం నుంచి భారతదేశ అభివృద్ధి వరకు ఎన్నో త్యాగాలు చేసిందని ఆయన పేర్కొన్నారు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని ఇందిరా గాంధీ దేశ సమగ్రత కోసం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టారని సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీని క్లిష్ట పరిస్థితుల్లో బలోపేతం చేశారని అన్నారు అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ రాహుల్ గాంధీ రైతులు యువత మహిళలు నిరుద్యోగులు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు ప్రజల తరఫున ప్రశ్నించే నాయకుడిని భయపెట్టాలని ఆయన గొంతును అణిచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం దాడులు మరియు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడటం దేశానికి మంచిది కాదన్నారు దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ కి పెరుగుతున్న ప్రజాదరణ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న అపారమైన ఆదరణను చూసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భయపడుతోంది అందుకే ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయాలని ప్రయత్నిస్తోంది కానీ ప్రజాస్వామ్యాన్ని ఎవరూ అణచలేరు సత్యాన్ని ఎవరూ దాచలేరు అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం అని అన్నారు. ప్రజాస్వామ్యం రాజ్యాంగం లౌకిక విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేవరకొండ ప్రజల తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారుఅనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ నిరసన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
24 శుక్రవారం జూలై 2026

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు వేగవంతం చేయాలి

## : అడిషనల్ కలెక్టర్ డా. కిరణ్మయి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 23:-
రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భౌతిక నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ డా. కిరణ్మయి ఆదేశించారు. జిల్లా విద్యాశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మండల విద్యాధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి మండల విద్యాధికారి తమ పరిధిలోని ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యార్థుల భౌతిక నమోదుకు సంబంధించిన తాజా వివరాలను సేకరించాలని సూచించారు. భౌతిక నమోదు గణాంకాలు, యూడైస్ (ఖణxూజు)లో నమోదైన విద్యార్థుల సంఖ్య మధ్య ఉన్న వ్యత్యాసాలను గుర్తించి వెంటనే సరిచేయాలని ఆదేశించారు. ప్రీ-ప్రైమరీ, కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి మండల విద్యాధికారి తమ పరిధిలోని పాఠశాలలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, కొన్ని పాఠశాలలు జీరో ఎన్‌రోల్‌మెంట్ స్థాయికి చేరడానికి గల కారణాలను పరిశీలించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హాజరు, ఎఫ్ఆర్ఎస్ (ఖీ=ూ) హాజరు నమోదును సమీక్షించిన ఆమె, ఎంఆర్సీలలో సీఆర్పీల హాజరు తక్కువగా ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న సివిల్ వర్క్స్ పురోగతిని సమీక్షించి, ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, ముఖ్యంగా దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నెలా ఇలాంటి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని, మండల విద్యాధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని డా. కిరణ్మయి సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరిస్తేనే ప్రాణాలకు భద్రత: డీసీపీ శివమ్ ఉపాధ్యాయ్



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 23:-
ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో ఓల్డ్ అజీజ్‌నగర్ గేట్ వద్ద గురువారం హెల్మెట్ వినియోగం, రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ డీసీపీ శివమ్ ఉపాధ్యాయ్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతకు సంబంధించిన కీలక సూచనలు చేశారు. సుమారు 70 మంది వాహనదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఆయన, రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్లే ఎక్కువ మంది తీవ్ర గాయాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే ప్రయాణికుడు కూడా తప్పనిసరిగా ఐఎస్ఐ ప్రమాణాలున్న హెల్మెట్ ధరించాలని సూచించారు. నాణ్యమైన హెల్మెట్ ప్రాణాలను కాపాడగలదని, ప్రతి ప్రయాణంలో దానిని అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే వాహనదారులు లేన్ క్రమశిక్షణ పాటించడం, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం, ట్రిపుల్ రైడింగ్ చేయకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నళ్లు, రోడ్డు సూచికలను గౌరవించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమం అనంతరం అర్హులైన ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ బి. సతీష్‌తో పాటు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలు అమలు చేయాలి

## : మల్లోజుల శ్రీనివాసచారి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 23:-
ఇబ్రహీంపట్నం: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి మల్లోజుల శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు, అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. ఉద్యమకారుల సమస్యలపై ప్రభుత్వం కే.కే. కమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరపడం స్వాగతించదగ్గ పరిణామమని, కమిటీ నివేదిక ఆధారంగా న్యాయమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడికి కేసులతో సంబంధం లేకుండా గుర్తింపు ఇవ్వాలని, అమరుల కుటుంబాలకు ప్రత్యేక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి ఆర్థిక సహాయం, నెలకు రూ.25 వేల పెన్షన్, ఉద్యమ నాయకులపై నమోదైన కేసుల ఉపసంహరణ, జైలులో ఉన్న నాయకుల విడుదల వంటి హామీలను అమలు చేయాలని కోరారు. అలాగే ఉద్యమకారుల పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, రైలు, బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళ ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండి..

## – ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుందాం

## :రాష్ట్ర అటవి పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ








హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధిహన్మకొండ; జూలై 23.
తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టాజీఖ) హనుమకొండ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం "దీతీఘుని ఖీతీవవ టతీశీఎ ణతీబస్త్రం దీబఅశ్రీఒ ఖ దీతీఅస్త్రష్ట్ర ఖీబ్‌బతీవ", "ూఱఎ చీశ్‌శీ ణతీబస్త్రం" నినాదాలతో హనుమకొండ కలెక్టరేట్ నుంచి కాళోజీ జంక్షన్ వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికిరాష్ట్ర అటవి పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ ర్యాలీలో ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, హనుమకొండ అదనపు కలెక్టర్ రవి, వరంగల్ డీసీపీ ధారా కవిత, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి 2కే రన్‌ను ప్రారంభించారు. అనంతరం అధికారులు, విద్యార్థులు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలతో కలిసి "సే నో టు డ్రగ్స్" ప్రతిజ్ఞ చేయించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, సమాజ నిర్మాణంలో బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో నార్కోటిక్స్ డీఎస్పీ రమేష్ , డిటిఓ జనార్ధన్ రెడ్డి, ఎంవీఐ కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, డి పి ఆర్ ఓ అయుబ్ అలీ ,కుడా మాజీ చైర్మెన్ సుందర్ రాజ్ యాదవ్ తో పాటు జర్నలిస్ట్ యూనియన్ బాధ్యులు ,పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ఎన్ సి సి క్యాడెట్స్, ఎన్ ఎస్ ఎస్, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు పాల్గొని డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.

# తుర్కయంజాల్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం..




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 23:-
ఢిల్లీలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం ఆందోళన నిర్వహించారు. జీహెచ్ఎంసీ 53, 56 డివిజన్ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బచ్చిగళ్ల రమేష్ నగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశమై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, రాజకీయ నిరసనల పేరుతో దేశ అత్యున్నత పదవికి అవమానం కలిగించేలా వ్యవహరించడం సరికాదన్నారు. నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్న సమయంలో విద్యార్థులు, యువత దృష్టి మరల్చే విధంగా రాజకీయ ఆందోళనలు చేపట్టడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవిస్తూ రాజకీయ విమర్శలు చేయాలని, వ్యక్తిగత స్థాయికి దిగజారి దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలను బీజేపీ ఖండిస్తుందని పేర్కొన్నారు. దేశ గౌరవాన్ని కించపరిచే ప్రయత్నాలను సహించబోమని, అవసరమైతే ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ కార్యకర్తలు తగిన రీతిలో స్పందిస్తారని ఆయన హెచ్చరించారు. అనంతరం కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కొండ్రు పురుషోత్తం, నోముల కార్తీక్ గౌడ్, కొంతం బాల్‌రెడ్డి, మల్లెల ప్రేమ్, నందగిరి సురేష్, గుండ కృష్ణ, నాయిని సంజీవరెడ్డి, మడుగుల బాలకృష్ణ, కంచనాని దాసు, సురేష్ సాగర్, మలేళ్ల రమేష్, అజయ్ గౌడ్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవతో సార్థకమైన జన్మదినం..

## యువతకు అభిషేక్ రెడ్డి సందేశం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూలై 23:-
ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి తన జన్మదినాన్ని సామాజిక చైతన్యానికి వేదికగా మార్చి అందరి ప్రశంసలు అందుకున్నారు. సాధారణంగా జన్మదిన వేడుకలు కేక్ కటింగ్‌లు, సంబరాలకే పరిమితమవుతుంటే, అభిషేక్ రెడ్డి మాత్రం యువతలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. "వ్యసనాలకు దూరంగా... బాధ్యతాయుతమైన జీవితానికి చేరువగా" అనే సందేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, అదనపు కలెక్టర్ రామచంద్రారెడ్డి, ఫ్యూచర్ సిటీ డీసీపీ నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు, ఆదిభట్ల ఏసీపీ ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి భవిష్యత్తును మాత్రమే కాకుండా కుటుంబం, సమాజాన్నీ తీవ్రంగా దెబ్బతీస్తుందని హెచ్చరించారు. ప్రతి యువకుడు చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని సూచించారు.
అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ జన్మదినాన్ని కేవలం వ్యక్తిగత వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని అందించే అవకాశంగా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. యువత ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సేవా భావంతో జన్మదినాన్ని నిర్వహించిన అభిషేక్ రెడ్డిని పలువురు అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

# రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేశ్



రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పోలవరం జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఇందులో భాగంగా ఆయన గురువారం రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి, వారి నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం, మంత్రి లోకేశ్ రోడ్డు మార్గంలో పోలవరం జిల్లాలోని రంపచోడవరం బయలుదేరి వెళ్లారు. పర్యటనలో భాగంగా ఈ రోజు రాత్రికి రంపచోడవరం మండలం జగరంపల్లి వద్ద ఏర్పాటు చేసిన వేదికలో ఆయన బస చేయనున్నారు. శుక్రవారం ఉదయం రంపచోడవరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే 'మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్'లో మంత్రి లోకేశ్ పాల్గొంటారు. ఈ సమావేశంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆయన ముచ్చటించనున్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
24 శుక్రవారం జూలై 2026

# మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన మలేష్ యాదవ్ ని సన్మానించిన దేవేందర్ నాయక్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 23:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా మల్లేష్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా.. గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్.. ఘనంగా సన్మానించడం జరిగింది దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. మల్లేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి చేపట్టిన సందర్భంగా.. మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఉంటుందని ఆకాంక్షించారు.. మల్లేష్ యాదవ్ నేతృత్వంలో.. మహేశ్వరం మండలంలోని గ్రామాలు అభివృద్ధి పనులు వేగవంతం చేయడం జరుగుతాయి అని అన్నారు. అతను ఒక నాయకుడిగా కాకుండా ప్రతి ఒక్కరిని కలుపుకోపోయే విధంగా ఉండటం వల్లనే ఈ యొక్క బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది.. అని గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మాజీ సర్పంచ్ కే యాదయ్య తుమ్మలూరు మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి సర్పంచ్ ప్రవీణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య బాలరాజ్ ప్రశాంత్ రెడ్డి వార్డు మెంబర్ ఎం రవి తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టు దేవేందర్ నాయక్ తెలియజేశారు

# జర్నలిస్టుల హక్కుల రక్షణే 'టిజెఏ' ధ్యేయం



హైదరాబాద్ ఎస్టేట్ 23జులై 2026
మంచిర్యాలజిల్లా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ నిరంతరం పోరాడుతోందని టిజెఎ జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టిజెఎ) 12వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ నేతృత్వంలో ఈ వేడుకలను వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జర్నలిస్టులు వృద్ధులకు అన్నదానం చేసి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అనంతరం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పార్వతి సురేష్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో జిల్లాలోని జర్నలిస్టు నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.రాష్ట్రంలోని జర్నలిస్టులందరినీ ఒకే తాటిపైకి తెచ్చి వారి ఐక్యతను చాటడంలో టిజెఎ కీలక పాత్ర పోషిస్తోందని నాయకులు పేర్కొన్నారు. సంస్థను రాష్ట్రవ్యాప్తంగా అగ్రగామిగా, బలమైన శక్తిగా తీర్చిదిద్దడంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల లక్ష్మణ్ అందిస్తున్న సేవలు, క్రమశిక్షణ అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టుల సంక్షేమానికి, వృత్తిపరమైన రక్షణకు టిజెఎ అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిజెఎ జిల్లా నాయకులు సారంగరావు, దేగ ఆంజనేయులు, గట్టయ్య, గంగులు, అమర్నాథ్ రెడ్డి, గౌతం, పురుషోత్తం, ప్రేమ్ జీవన్, సతీష్, వినీత్, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు విచారణలో జాప్యం బాధాకరం

## - న్యాయం ఆలస్యం కాకుండా త్వరితగతిన విచారణ పూర్తి చేయాలి

### : డా. పిట్టా వరప్రసాద్

హైదరాబాద్ స్టేట్ న్యూస్ ప్రతినిధి రాజమండ్రి, జూలై 23:
వైసీపీ మాజీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ (అనంత బాబు) ప్రధాన నిందితుడిగా ఉన్న డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షుల విచారణ మరోసారి వాయిదా పడటం బాధాకరమని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కార్యదర్శి డా. పిట్టా వరప్రసాద్ పేర్కొన్నారు.ఇప్పటికే ఈ కేసులో జిల్లా కోర్టులో సాక్షుల విచారణ కొనసాగగా, జిల్లా జడ్జి హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన అనంతరం కేసు విచారణ రాజమండ్రి ఏసీబీ కోర్టుకు బదిలీ అయింది.ఈ రోజు సాక్షుల విచారణ జరగాల్సి ఉండగా, నిందితుడు అనంత బాబు తరఫు న్యాయవాదులు ఏసీబీ కోర్టు అవినీతి నిరోధక చట్టాలకు సంబంధించిన కేసులను మాత్రమే విచారించాల్సి ఉంటుందని, ఈ కేసు విచారణ సెషన్స్ కోర్టులోనే జరగాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ అంశంపై విచారణాధికారానికి సంబంధించిన నిర్ణయం తీసుకునేందుకు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి కేసును జూలై 30కు వాయిదా వేశారు.ఈ సందర్భంగా డా. పిట్టా వరప్రసాద్ మాట్లాడుతూ, సుబ్రహ్మణ్యం కుటుంబానికి న్యాయం జరగాలంటే కేసు విచారణలో అనవసర జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. న్యాయ ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా సంబంధిత న్యాయస్థానాలు, అధికారులు చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కేసులో సాక్షుల భద్రతకు ఎటువంటి లోటు లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) అండగా ఉంటుందని డా. పిట్టా వరప్రసాద్ స్పష్టం చేశారు.

# మడే ముత్తమ్మకు అశ్రునివాళి..

## పూర్ణిమబిక్షపతి దంపతులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



మంగపేట, జులై 23 హైదరాబాద్ ఎస్టేట్:
ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి తల్లి, ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ అత్తగారు మడే ముత్తమ్మ దశదినకర్మ కార్యక్రమం గురువారం మంగపేట మండలం నర్సాయిగూడెం గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు మడే ముత్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మడే పూర్ణిమమడే బిక్షపతి దంపతులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆదివాసీ కుటుంబంలో జన్మించిన మడే ముత్తమ్మ తన కుటుంబ అభ్యున్నతినే జీవిత ధ్యేయంగా భావించి అహర్నిశలు శ్రమించారని కొనియాడారు. ఎన్నో కష్టనష్టాలను అధిగమిస్తూ తన పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడేలా చేయడంలో ఆమె విశేష కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే కోడలు మడే పూర్ణిమ ప్రజాసేవ, రాజకీయ రంగాల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని నిరంతరం ప్రోత్సహిస్తూ ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని నింపారని గుర్తు చేశారు. మడే ముత్తమ్మ నిరాడంబర జీవనం, సేవాతత్పరత, కుటుంబ విలువలు, క్రమశిక్షణ, త్యాగనిరతి ఆమె వ్యక్తిత్వానికి ప్రతీకలని నాయకులు పేర్కొన్నారు. ఆమె మరణం కుటుంబ సభ్యులకే కాకుండా బంధుమిత్రులు, ఆమెను సన్నిహితంగా తెలిసిన ప్రతి ఒక్కరికీ తీరని లోటని ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జయరాం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆక రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ యానయ్య, పైడిపల్లి వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి సురేష్, రంజిత్, అయిత రమేష్, మర్రి ఇంద్రసేనారెడ్డి, బొబ్బిలి వెంకట్ రెడ్డి, శేఖర్ గౌడ్, గట్టి ఎల్లయ్య, దిలీప్, తాళ్లపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలంలో జలసిరి పథకంతో రైతులకు 100 శాతం సబ్సిడీ

## – ఎంపీడీఓ శారదమ్మ



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూలై 23:
మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జలసిరి (VBG`RAM`G) కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జలసిరి కార్యక్రమం ద్వారా చిన్న,సన్నకారు రైతులకు 100 శాతం సబ్సిడీతో వివిధ నీటి సంరక్షణ,నీటి వనరుల అభివృద్ధి పనులను అందించడం,భూగర్భ జలాలను పెంపొందించడం, రైతులకు సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడం వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం,భూగర్భ జలాలను పెంపొందించడం,రైతులకు అవసరమైన నీటి వనరులను అందుబాటులోకి తీసుకురావడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.అర్హులైన చిన్న,సన్నకారు రైతులు జలసిరి కార్యక్రమం ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శారదమ్మ,డివిజనల్ పంచాయతీ అధికారి సామిరెడ్డి,ఏపీడీ,ఇబ్రహీంపట్నం,ఎంపీఓ రవీందర్ రెడ్డి,ఏఓ నాగమణి,సంబంధిత లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు,మండల సర్పంచులు,ఉప సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమించిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కి ధన్యవాదాలు తెలియజేసిన మల్లేష్ యాదవ్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 23:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తూ మండల నాయకులను మరియు ప్రతి కార్యకర్తతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ.. యొక్క బాధ్యత అప్పజెప్పినందుకు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. పైన ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య సీనియర్ నాయకులు కూన యాదయ్య కర్ణాకర్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి పాండు నాయక్ ఉప్పుగడ్డ తండా సర్పంచి రాజు నాయక్ ప్రవీణ్ సర్పంచ్ గంగారం తండా సర్పంచ్ దేవేందర్ నాయక్ రామచంద్ర కూడా సర్పంచ్ ఉప సర్పంచ్ భాస్కర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు శివగంగా ఆలయ టెంపుల్ చైర్మన్ అల్లే కుమార్ మంత్రి బాలరాజ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు బొల్లు కుమార్ నడికుడ శివ దుబ్బచెర్ల సుధాకర్ తదితరులు యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

## – ఆగస్టు 37 శాంతియుత మహాదీక్షలను విజయవంతం చేయాలి

### : ఈర్ల కుమార్ మాదిగ




హైదరాబాద్, జులై 23 హైదరాబాద్ ఎస్టేట్
దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన ఎస్సీ హోదా కల్పించాలని, ఈ డిమాండ్ సాధన కోసం ఆగస్టు 3 నుంచి 7 వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే దళిత క్రైస్తవ శాంతియుత మహాదీక్షలను విజయవంతం చేయాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక (డీసీఐవీ) వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్ల కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మతం వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించినదని, కులం సామాజిక వాస్తవమని పేర్కొన్న ఆయన, మతం మారినప్పటికీ దళిత క్రైస్తవులు నేటికీ సామాజిక వివక్షను ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాంటప్పుడు వారికి ఎస్సీ హోదా నిరాకరించడం రాజ్యాంగంలోని సమానత్వం, సామాజిక న్యాయం, మత స్వేచ్ఛ స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. 1950 రాష్ట్రపతి ఉత్తర్వు కారణంగా దళిత క్రైస్తవులు ఎస్సీ హక్కులకు దూరమయ్యారని, జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సులను అమలు చేసి దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మతం మారినంత మాత్రాన కుల వివక్ష అంతరించిపోదని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడం ఎలాంటి ప్రత్యేక రాయితీ కాదని, దశాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక అన్యాయాన్ని సరిదిద్దే రాజ్యాంగబద్ధ చర్య అని పేర్కొన్నారు.
ఆగస్టు 3 నుంచి 7 వరకు నిర్వహించే శాంతియుత మహాదీక్షల్లో రెండు తెలుగు రాష్ట్రాల బిషప్‌లు, పాస్టర్ల సంఘాలు, చర్చి నాయకులు, దళిత సంఘాలు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, మహిళలు, యువత, ప్రజాసంఘాలు పెద్దఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో డీసీఐవీ నాయకులు ఎర్రోళ్ల బాబు, నాగారపు స్వామి, ఆరిశం శంకర్, ఈర్ల హరినాథ్, జన్ను మధుకర్, పాస్టర్లు దామెర రమేష్, కర్ర కిరణ్, మాదారపు రాజు, మురళి, పులి శ్రీకాంత్ మాదిగ, బస్కే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పనిలో రాహుల్ గాంధీ

## కందుల శ్రీనివాస్ మండల అధ్యక్షులు సుల్తానాబాద్

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశంగా కీర్తించబడుతున్న భారతదేశ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి గారి నివాసాన్ని ముట్టడించే ప్రయత్నం తన అవివేకతనాన్ని తెలియజేస్తుందని బిజెపి సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ తెలియజేశారు.

ఈ సందర్భంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్,ఎలిగేడు మండల అధ్యక్షులు గాదె రంజిత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్ మండల నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించి అంబేద్కర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై నమ్మకం లేకనే రాహుల్ గాంధీ ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని పార్లమెంట్ నడుస్తున్న సందర్భంలో పార్లమెంట్ ఆవరణలో తన గళాన్ని వినిపించాల్సింది పోయి పిరికి పందలాగ యువతను తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో జాతి వ్యతిరేక శక్తులను కూడా కట్టుకొని ప్రపంచంలో భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారిని అపరాధిగా చూపించే ప్రయత్నం చేశారని, కేవలం యువతను అయోమయంలో పడేసి తన రాజకీయ కుటంత్రంలో యువతను బలి పశువు చేసే ప్రయత్నం చేశారని భారత ప్రభుత్వం పార్లమెంట్లో నీట్ పరీక్ష పై చర్చకు సిద్ధంగా ఉన్న రాహుల్ గాంధీ తన స్వార్థపూరిత జాతి వ్యతిరేక విధానాలను ప్రతిబింబించారని విమర్శించారు.

జంతర్మంతర్లో క్రాక్రోచ్ పార్టీ చేస్తున్నటువంటి నిరసన దీక్ష కేవలం నీట్ పరీక్ష అవకతవకలపై కాదని యావత్ భారతాన్ని విభజించే ప్రయత్నం అని జాతి వ్యతిరేక నినాదాలు,ఆర్టికల్ 370 పునరుద్ధరించాలని అలాగే హిందూ దేవి దేవతలను కించపరుస్తూ ఆందోళనకారులు చేస్తున్నటువంటి ఈ దీక్ష కేవలం వారి స్వార్థ రాజకీయాలను తెలియజేస్తుంది తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కి కనీస అవగాహన లేకుండా తన నోటికి వచ్చినట్టు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం

ఆకాశం వైపు ఉమ్మి వేయడం ఒక్కటేనని, తన పార్లమెంట్ పరిధిలో తన సొంత అనుచరులనే కాపాడుకోలేని చేతగాని దద్దమ్మని పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తన తండ్రి మంత్రి వివేక్ మరియు వంశీ అనుచరులను పోలీసులతో అలాగే తమ అనుచరులతో భౌతిక దాడులు చేపిస్తున్నప్పటికీ వారిని కాపాడుకోలేని వంశీ భారత ప్రధానిని విమర్శించడం తన పరిపక్వతలేమికి నిదర్శనం అని ఇంకోసారి మా ప్రియతమ నాయకులు నరేంద్ర మోడీ గారిని విమర్శిస్తే పార్లమెంటులో పరిధిలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి,బీజేపీ సీనియర్ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్,ఎల్లేంకి రాజన్న,లంక శంకర్,ఏగొలపు సదయ్య గౌడ్,పాసేడ్ల రవీందర్, కొల్లూరి సంతోష్ కుమార్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,దొంగల శ్రీనివాస్ రెడ్డి,బండారి లత, మెండే శంకరయ్య, మల్కా భాగ్యలక్ష్మి, ఎరవెల్లి అనిల్ రావు,ఎర్రం సంతోష్ రెడ్డి, వడ్లకొండ శశివర్ధన్,మేకల రాజయ్య, అమరగొండ గంగయ్య,వీరగోని కిరణ్ గౌడ్,కొత్తూరి సంపత్, గుర్రం రమేష్,చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, బుర్ర సతీష్,పొన్నం శ్రీనివాస్,కరెంగుల నవీన్,ఐలవేనా శ్రీనివాస్,దాసరి చందు, వలస సాయికిరణ్, నల్లవెల్లి బాలకృష్ణ, ఈర్ల ప్రశాంత్, మనుపటి బాలకృష్ణ,బూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# నా తండ్రి నేర్పిన పాఠం ఇదే

## : నీట్ వివాదంపై సచిన్ టెండూల్కర్ స్పందన



నీట్-యూజీ 2026 పరీక్షలో చోటుచేసుకున్న అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్న తరుణంలో, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ స్పందించాడు. కష్టపడి పనిచేసే తత్వానికి, నిజాయతీకి మరియు ప్రతిభకు సముచిత గుర్తింపు లభించే సంస్కృతిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చాడు. ఈ మేరకు గురువారం ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని పంచుకున్నాడు. ఈ సందర్భంగా తన తండ్రి, ప్రొఫెసర్ రమేశ్ టెండూల్కర్ నేర్పిన విలువైన పాఠాన్ని సచిన్ గుర్తుచేసుకున్నాడు. "పరాజయం పర్వాలేదు కానీ, మోసం మాత్రం చేయకూడదు. విజయం కోసం ఎప్పుడూ అడ్డదారులు తొక్కవద్దని మా నాన్న నాకు చెప్పేవారు. సమాజంలో పెద్దలుగా, మన సంస్కృతిని సరైన మార్గంలో తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని పేర్కొన్నాడు. కేవలం ఫలితాలకే ప్రాధాన్యమిచ్చే సమాజం, ప్రతిభ కంటే అక్రమ మార్గాలనే ఎక్కువగా ఆశ్రయిస్తుందని అభిప్రాయపడ్డాడు. "తమ కష్టానికి తగిన ప్రతిఫలం దక్కలేదని విద్యార్థులు నిరాశ చెందడం సహజం. భవిష్యత్తులో వారికి మళ్లీ ఇలాంటి చేదు అనుభవాలు ఎదురుకాకుండా మనమందరం సమష్టిగా కృషి చేయాలి" అని సచిన్ టెండూల్కర్ సూచించాడు. యువత ఆకాంక్షలను పరిరక్షించే దిశగా త్వరలోనే సరైన పరిష్కారాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశాడు. నీట్-యూజీ 2026 పరీక్ష పత్రాల లీకేజీతో పాటు పలు అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు నేపథ్యంలో, ఢిల్లీలోని జంతర్ మంతర్ సహా దేశవ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో బాధితులకు పలువురు ప్రముఖులు తమ మద్దతును ప్రకటిస్తున్నారు.

# నీట్ నిరసనలు

## : అల్లర్ల నిందితుల పాస్‌పోర్ట్‌ల రద్దు యోచనలో ఢిల్లీ పోలీసులు



నీట్-యూజీ 2026 పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో విద్యార్థి సంఘాలు చేపట్టిన నిరసనల్లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, దాడులకు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న నిందితుల పాస్‌పోర్ట్‌లను రద్దు చేసే అంశాన్ని ఢిల్లీ పోలీసులు తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. 'చలో సంసద్' పిలుపులో భాగంగా నిరసనకారులు పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన సమయంలో పోలీసులతో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ కేసుల్లో అరెస్టయిన కీలక నిందితులు విచారణ దశలో దేశం విడిచి పరారయ్యే అవకాశం ఉందని భావిస్తున్న అధికారులు, ముందస్తు జాగ్రత్త చర్యగా వారి పాస్‌పోర్ట్‌లను రద్దు చేయించాలని యోచిస్తున్నారు. సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం కేంద్ర దర్యాప్తు సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను చేపట్టాలని పోలీసులు భావిస్తున్నారు. గత కొన్ని వారాలుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, పరీక్షల నిర్వహణ విధానంలో సమూల సంస్కరణలు తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసనలు అధిక భాగం శాంతియుతంగానే సాగినప్పటికీ, కొన్ని చోట్ల రాళ్ల దాడి, పోలీసు వలయాలను ఛేదించే ప్రయత్నాలు జరగడంతో ఇరుపక్షాలకు చెందిన పలువురు గాయపడ్డారు. ఈ ఘటనలకు సంబంధించి పోలీసులు ఇప్పటికే పలు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. అయితే, పాస్‌పోర్ట్‌ల రద్దుపై ఇంకా ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుతం ఈ అంశం సమీక్ష దశలోనే ఉందని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# మహిళా ప్రాతినిధ్యం ఏది?కేశవరావు కమిటీని నిలదీత



తెలంగాణ ఉద్యమకారుల ఎంపిక కమిటీలో మహిళలకు ఎందుకు ప్రాతినిధ్యం కల్పించలేదు. ఉద్యమంలో మహిళలు పాల్గొనలేదా? అని ఎంపిక కమిటీ చైర్మన్ కే కేశవరావు, ఇతర కమిటీ సభ్యులను మహిళలు నిలదీశారు. గురువారం ఉద్యమకారుల కమిటీ సమావేశంలో తమ అభిప్రాయాలు తెలుపడానికి పలువురు మహిళలు హాజరయ్యారు. కమిటీ ఎదుట మాట్లాడటానికి కూడా తమకు అవకాశమివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో చైర్మన్ కే కేశవరావు అసహనానికి గురై సమావేశం నుంచి రెండుసార్లు బయటికెళ్లి తిరిగొచ్చారు. అయినా శాంతించని మహిళలు ప్రశ్నలవర్షం కురిపించసాగారు. దీంతో అల్లరి చేయొద్దు, మీడి యా సమావేశం ఉన్నదంటూ వారిపై అగ్ర హం వ్యక్తం చేశారు. దీంతో మహిళ తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తూ బయటకు వెళ్లిపోయారు. ఉద్యమకారులను సాధ్యమైనంత త్వరగా గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని కేశవరావు వెల్లడించారు.

# వైసీపీ నేత సీదిరి అప్పలరాజుకు 14 రోజుల రిమాండ్



వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు పలాస కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. రోడ్డు ప్రమాదం కేసులో తన కుమారుడిని రక్షించేందుకు ప్రయత్నించారన్న తీవ్ర ఆరోపణలపై పోలీసులు ఆయన్ను బుధవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గురువారం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, ఇటీవల అప్పలరాజు కుమారుడు ఆరవ్ నడిపిన బైక్ ఢీకొని దానయ్య అనే గొర్రెల కాపరి మృతి చెందాడు. ఈ కేసులో తన 18 ఏళ్ల కుమారుడిని కాపాడేందుకు అప్పలరాజు ప్రయత్నించారని పోలీసులు ఆరోపించారు. ప్రమాదానికి కారణమైన తన కుమారుడి స్థానంలో సిద్ధార్థ్ అనే మరో కుర్రాడిని నిందితుడిగా చిత్రీకరించేందుకు ఆయన యత్నించారని అభియోగాలు నమోదు చేశారు. అంతేకాకుండా, మృతుడి కుటుంబాన్ని డబ్బుతో ప్రలోభపెట్టాలని చూశారని, కేసుకు సంబంధించిన కీలక సాక్ష్యాధారాలను తారుమారు చేసి దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పోలీసులు తమ రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. బుధవారం అరెస్ట్ చేసిన తర్వాత, గురువారం పలాస జీజీహెచ్ లో అప్పలరాజుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పలాస కోర్టులో ప్రవేశపెట్టారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, అప్పలరాజుకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఆదేశాలతో అధికారులు ఆయన్ను అంపోలు జైలుకు తరలించారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పేద విద్యార్థిని చదువుకు మంత్రి కోమటిరెడ్డి రూ.10 లక్షల సాయం



ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆకాంక్ష ఉన్నా, ఆర్థిక స్తోమత అడ్డంకిగా మారిన ఒక నిరుపేద విద్యార్థినికి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అండగా నిలిచారు. జర్మనీలో ఉన్నత చదువుల కోసం ఎంపికైన సదరు విద్యార్థినికి రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన పరిమళ అనే విద్యార్థిని చిన్నప్పటి నుంచి చదువులో ప్రతిభ కనబరుస్తోంది. ఐఐటీ మద్రాస్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె, జర్మనీలోని ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ చేసేందుకు సీటు సాధించింది. అయితే, పరిమళ తల్లిదండ్రులు దినసరి కూలీలు కావడంతో విదేశీ విద్యకు అవసరమైన భారీ ఖర్చులను భరించడం వారికి భారంగా మారింది. ఈ విషయాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి, తమ 'కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్' ద్వారా ఆ విద్యార్థినికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సకాలంలో అందిన ఈ సాయం తన విద్యా లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా పరిమళ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసింది.

# విద్యార్థి సంఘాల బంద్..

## ఓయూ పరిధిలో రేపటి పరీక్షలు వాయిదా



ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) కీలక నిర్ణయం తీసుకుంది. జూలై 24, శుక్రవారం నాడు జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడంతో వర్సిటీ అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

నీట్ యూజీ 2026 పేపర్ లీకేజీ వ్యవహారం, కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ వంటి వామపక్ష, కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బంద్‌కు పిలుపునిచ్చాయి. ఢిల్లీలో 'ఛలో పార్లమెంటు మార్చ్' నిర్వహించిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారని ఆరోపిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, బంద్ కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో అధికారులు ముందుస్తు జాగ్రత్త చర్యగా పరీక్షలను వాయిదా వేశారు. ఈ నిర్ణయం ఓయూ పరిధిలోని అన్ని అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో జేఎన్‌టీయూ-హైదరాబాద్ వంటి ఇతర విద్యాసంస్థలు కూడా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాయి. పరీక్షల వాయిదాతో విద్యార్థులకు తాత్కాలికంగా ఊరట లభించినప్పటికీ, అకడమిక్ క్యాలెండర్‌పై దీని ప్రభావం పడనుంది. వాయిదా పడిన పరీక్షల తదుపరి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని వర్సిటీ అధికారులు వెల్లడించారు.

# ప్రమాదం కేసులో కొడుకు ఉంటే...

## తండ్రిని అరెస్ట్ చేస్తారా?: వరుదు కల్యాణి



మాజీ మంత్రి, వైసీపీ నేత సీదిరి అప్పలరాజు అరెస్ట్ పూర్తిగా చంద్రబాబు ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమేనని వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నారనే ఒకే ఒక్క కారణంతో ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలన హిట్లర్, గడాఫీలను మించిపోయిందని... పోలీసు వ్యవస్థను తమ సొంత శాఖలా వాడుకుంటున్నారని విమర్శించారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన కేసులో కుమారుడు ఉంటే, తండ్రిని అరెస్ట్ చేయడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చి నమోదు చేయడాన్ని కోర్టు కూడా తప్పుపట్టడంతో మళ్లీ సెక్షన్లు మార్చారని, ఇది ప్రభుత్వ దివాలాకోరుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరుసగా బీసీ నాయకులనే లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని కల్యాణి ఆరోపించారు. జోగి రమేశ్, కారుమూరి నాగేశ్వరరావు, రమేశ్ యాదవ్, సీదిరి అప్పలరాజు... ఇలా బీసీ నేతలను ఎదుగనీయకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని, త్వరలోనే బలహీన వర్గాలన్నీ ఏకమై ఈ ప్రభుత్వానికి గట్టి సమాధానం చెబుతాయని హెచ్చరించారు. గుంటూరులో మహిళపై జరిగిన దారుణం, సినీనటి జత్వానీ కేసుల్లో ప్రభుత్వం తీవ్రంగా ఇరుక్కుపోవడంతో... ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ అరెస్టుల నాటకం ఆడుతున్నారని విమర్శించారు. విశాఖలో ఆరుగురు మత్స్యకారుల గల్లంతుపై సీదిరి అప్పలరాజు గట్టిగా నిలదీశారనే ఆయనపై కక్ష కట్టారని తెలిపారు. గతంలో కందుకూరు, గుంటూరులో చంద్రబాబు సభల వద్ద అమాయకులు చనిపోతే చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయలేదని, టీడీపీ నేతల పిల్లలు తప్పులు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నడుస్తున్న తీరు చూసి పారిశ్రామికవేత్తలు భయపడి వెనక్కి వెళ్లిపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు.

# తిరుమలను రాజకీయం చేయొద్దు

## : వైసీపీపై భాను ప్రకాశ్ రెడ్డి ధ్వజం



పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను రాజకీయావసరాలకు వేదికగా మార్చవద్దని టీటీడీ బోర్డు సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని, ఆలయ వ్యవహారాలను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని వైసీపీ నేతలకు గట్టి హితవు పలికారు. ఢిల్లీ వేదికగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుమల ఘాట్ రోడ్డులో చోరీకి గురైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని పోలీసులు 24 గంటల్లోనే రికవరీ చేశారని, వెంటనే దాన్ని పునఃప్రతిష్ఠించామని తెలిపారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలపై దాడులు జరిగాయని భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. కానీ, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో దేవాలయాల పరిపాలన అత్యంత పారదర్శకంగా, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా సాగుతోందని వెల్లడించారు. తిరుమల టీటీడీ నిధుల మళ్లింపుపై ప్రశ్నిస్తూ, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడేముందు తగిన ఆధారాలతో మాట్లాడాలని సవాల్ విసిరారు. ఆలయ పాలన లేదా మరే ఇతర అంశంపై అయినా తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని భానుప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమే ధ్యేయంగా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా వైసీపీ నాయకులకు హితవు పలికారు.

# బాలకృష్ణకు గాయం..

## ఆరోగ్య పరిస్థితిపై పవన్ కల్యాణ్ ఆరా



హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. 'చీదీఖ111' చిత్ర షూటింగ్‌లో బాలకృష్ణ స్వల్పంగా గాయపడిన నేపథ్యంలో పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు.బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నానని, ఆయనకు కండరాల గాయం అయిందని తెలిసిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "బాలకృష్ణ గారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో తెలిపారు.ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, కుటుంబ సభ్యులు జూనియర్ ఎన్టీఆర్, నందమూరి కల్యాణ్ రామ్ కూడా బాలకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అభిమానులు సైతం తమ అభిమాన నటుడు త్వరగా కోలుకుని, తిరిగి సెట్స్‌పైకి రావాలని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు.

# చరణ్ సరసన రష్మిక?.. సుకుమార్ స్కెచ్ మామూలుగా లేదుగా!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో రాబోతున్న చిత్రం 'ఆర్‌సీ17' (వర్కింగ్ టైటిల్)పై సినీ వర్గాల్లో అంచనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడం, ఆ తర్వాత సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప' ఫ్రాంచైజీ సినిమాలు చరిత్ర సృష్టించడం నేపథ్యంలో... ఈ కొత్త ప్రాజెక్ట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు తుది దశకు చేరుకున్న ఈ సినిమాని త్వరలోనే సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సినిమాలో హీరోయిన్ ఎవరనే దానిపై ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. మొదట కియారా అద్వానీ పేరు వినిపించినా, తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న పేరు బలంగా వినిపిస్తోంది.సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన 'పుష్ప' సిరీస్‌తో రష్మిక పాన్-ఇండియా స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించుకుంది. ఆ చిత్రంలో ఆమె నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఇప్పుడు 'ఆర్‌సీ17' కోసం సుకుమార్ ఒక బలమైన, కథను మలుపు తిప్పే మహిళా పాత్రను రాసుకున్నారని, ఆ పాత్రకు రష్మిక అయితేనే పూర్తి న్యాయం చేయగలదని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. ఆమెకున్న పాన్-ఇండియా ఇమేజ్ కూడా సినిమాకు అదనపు ఆకర్షణగా నిలుస్తుందని చిత్రబృందం అంచనా వేస్తోంది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కేవలం గ్లామర్ కోసమే కాకుండా కథాగమనంలో అత్యంత కీలకంగా ఉండనుందని తెలుస్తోంది.చరణ్ మాస్ ఇమేజ్, సుకుమార్ టేకింగ్, దానికి రష్మిక నటన తోడైతే బాక్సాఫీస్ వద్ద కొత్త చరిత్ర ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే 'రంగస్థలం'తో రికార్డులు సృష్టించిన ఈ కాంబో, మరోసారి అంతకుమించిన విజయాన్ని అందుకుంటుందని అంచనా వేస్తున్నారు. అయితే, హీరోయిన్ ఎంపికపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.మరోవైపు రష్మిక ప్రస్తుతం తన భర్త విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి' అనే భారీ పీరియాడిక్ యాక్షన్ చిత్రంలో నటిస్తోంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం, 19వ శతాబ్దంలో రాయలసీమలో కరవు సమయంలో బ్రిటిష్ పాలనపై పోరాడిన ఓ యోధుడి కథ ఆధారంగా తెరకెక్కుతోంది. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత విజయ్-రష్మిక కాంబోలో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై కూడా భారీ అంచనాలున్నాయి.

# 'టాక్సిక్' నుంచి రెండో పాట..

## యశ్-తారా రొమాన్స్‌తో 'మనసు ఆగదు'!



రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'టాక్సిక్' విడుదలకు సిద్ధమవుతోంది. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా నుంచి చిత్రబృందం రెండో పాట 'మనసు ఆగదే'ను విడుదల చేసింది. ఇప్పటికే వచ్చిన తొలి పాట 'తబాహి'తో బోల్డ్ రొమాంటిక్ టోన్‌ను చూపించిన మేకర్స్.. ఇప్పుడు రెండో పాటలో అంతకుమించిన రొమాన్స్‌ను ఆవిష్కరించారు.ఈ పాటలో యశ్, బాలీవుడ్ నటి తారా సుతారియా మధ్య కెమిస్ట్రీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బాత్‌టబ్‌లో తారా ఎంట్రీ, ఆమెకు యశ్ గన్‌తో ఎంగేజ్‌మెంట్ రింగ్ తొడిగే సీన్, వర్షంలో ఇద్దరి రొమాంటిక్ మూమెంట్స్, కేఫ్‌లో ముద్దులతో సాగే సన్నివేశాలు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ పాట సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.లేడీ డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, రుక్మిణి వసంత్, తారా సుతారియా, హుమా ఖురేషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమాకు విశాల్ మిశ్రా, కనిష్క్ బాగ్చీ సంగీతం అందిస్తుండగా, కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. రెండో పాట విడుదలతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# ఐశ్వర్యలో ఆ అణకువే నచ్చుతుంది


## : జయా బచ్చన్ పాత వ్యాఖ్యలు వైరల్



బాలీవుడ్ నటి, మాజీ విశ్వసుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్‌పై ఆమె అత్త, సీనియర్ నటి జయా బచ్చన్ గతంలో కురిపించిన ప్రశంసలు మరోసారి వార్తల్లో నిలిచాయి. తన కోడలు ఐశ్వర్య తమ కుటుంబంలో ఎంత అన్యోన్యంగా కలిసిపోయారో, అంతటి స్టార్‌డమ్ ఉన్నప్పటికీ ఆమె ఎంతటి అణకువతో ఉంటారో జయా బచ్చన్ ఒక సందర్భంలో వివరించారు. దీనికి సంబంధించిన పాత వీడియో క్లిప్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.కరణ్ జోహార్ నిర్వహించే ప్రముఖ చాట్ షో 'కాఫీ విత్ కరణ్'లో పాల్గొన్న సందర్భంగా జయా బచ్చన్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఐశ్వర్య చాలా మంచి మనసున్న వ్యక్తి. ఆమెకు నా పట్ల ఎంతో గౌరవం, అభిమానం ఉన్నాయి. తను కూడా పెద్ద స్టార్ అయినప్పటికీ, మేమంతా కలిసి ఉన్నప్పుడు ఎప్పుడూ తన హోదాను ప్రదర్శించుకోదు. ఎంతో హుందాగా ఉంటూ, ఇతరుల మాటలను నిశ్శబ్దంగా వింటుంది. ఆమెలోని ఈ గుణం నాకు ఎంతగానో నచ్చుతుంది," అని జయ కొనియాడారు.కేవలం కుటుంబ సభ్యులతోనే కాకుండా, తమ స్నేహితులతో కూడా ఐశ్వర్య ఎంతో సాన్నిహిత్యంగా మెలుగుతారని జయ ఆనందం వ్యక్తం చేశారు. ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్‌ల వివాహం 2007 ఏప్రిల్ 20న జరిగిన విషయం తెలిసిందే. వీరికి 2011లో ఆరాధ్య అనే కుమార్తె జన్మించింది. 'కుచ్ నా కహో', 'ధూమ్ 2', 'గురు', 'రావణ్' వంటి పలు చిత్రాల్లో అభిషేక్, ఐశ్వర్య కలిసి నటించారు.

# 'నాకు ఒకే ఒక్క కూతురు.. ఆమె పేరు మణెమ్మ'

## : 'ఇరుముడి' డబ్బింగ్ ప్రారంభించిన రవితేజ



రవితేజ హీరోగా శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న 'ఇరుముడి' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. తాజాగా ఈ చిత్రానికి రవితేజ డబ్బింగ్ ప్రారంభించారు. షూటింగ్‌లో తన భాగాన్ని పూర్తి చేసిన ఆయన స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. అందులో "నాకు ఒకే ఒక్క కూతురు... ఆమె పేరు మణెమ్మ" అంటూ రవితేజ చెప్పిన డైలాగ్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ వీడియోలో దర్శకుడు శివ నిర్వాణ, బాలనటి నక్షత్ర కూడా కనిపించారు.ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. మరో మూడు రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు సమాచారం. మరోవైపు జి.వి. ప్రకాశ్‌కుమార్ రీ-రికార్డింగ్ పనులు కూడా ప్రారంభించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో కూతురిపై అపారమైన ప్రేమ చూపించే తండ్రిగా రవితేజ కనిపించారు. అనూహ్య సంఘటనల తర్వాత మద్యానికి బానిసైన అతడు, కూతురు మాటతో అయ్యప్ప మాల ధరించి జీవితాన్ని మార్చుకునే ప్రయాణం కథలో కీలకంగా ఉండనుంది.రవితేజ కెరీర్‌లో 77వ చిత్రంగా వస్తున్న 'ఇరుముడి'లో భక్తి, భావోద్వేగాలు, కమర్షియల్ అంశాలను సమపాళ్లలో మేళవించినట్లు చిత్రబృందం చెబుతోంది. తండ్రీకూతుళ్ల అనుబంధమే కథకు ప్రధాన బలమని సమాచారం. ఇందులో ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుండగా, బేబీ నక్షత్ర రవితేజ కూతురి పాత్రలో కనిపించనుంది. సాయికుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిర, శ్వాసిక కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మళ్లీ కామెడీ ట్రాక్‌లోకి అల్లరి నరేశ్.. హీరోయిన్‌ను పరిచయం చేసిన మేకర్స్



విలక్షణ నటనతో, కంటెంట్ ఆధారిత చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు అల్లరి నరేశ్, మళ్లీ తన ట్రేడ్ మార్క్ కామెడీ జానర్‌లోకి అడుగుపెడుతున్నాడు. అల్లరి నరేశ్ కథానాయకుడిగా నటిస్తున్న 65వ చిత్రం 'రంభ ఊర్వశి మేనక'. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ మంగళవారం ఓ కీలక అప్‌డేట్ ఇచ్చారు. చిత్రంలోని 'నా కంటి మీద కునుకే' పాట ప్రోమోను విడుదల చేయడంతో పాటు, ఈ సినిమాలో కథానాయికగా సురభి నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు."'రంభ ఊర్వశి మేనక' చిత్రం నుంచి అందమైన సురభిని పరిచయం చేస్తున్నాం. ప్రేమను సెలబ్రేట్ చేసే 'నా కంటి మీద కునుకే' పాట ప్రోమో ఇప్పుడు మీ కోసం" అంటూ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. రేపు (జూలై 22) పూర్తి లిరికల్ వీడియోను విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు స్పష్టం చేసింది.కొంతకాలంగా 'నాంది', 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' వంటి సీరియస్ చిత్రాలతోనూ ప్రేక్షకులను మెప్పించిన అల్లరి నరేశ్, ఈ సినిమాతో పూర్తిస్థాయి వినోదాన్ని పంచేందుకు సిద్ధమవుతున్నాడు. 'కామెడీ గోస్ కాస్మిక్' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం ఫాంటసీ కామెడీ జానర్‌లో రూపుదిద్దుకుంటోంది. స్వర్గం, అప్సరసలు వంటి అంశాలతో ముడిపడిన ఈ కథలో అల్లరి నరేశ్ మార్క్ కామెడీ పుష్కలంగా ఉంటుందని చిత్రవర్గాలు చెబుతున్నాయి.ఇటీవల విడుదలైన ఫస్ట్-లుక్ పోస్టర్ కూడా సినిమాపై అంచనాలను పెంచింది. స్వర్గంలోని మెట్లపై కూర్చుని, చేతిలో రంభ, ఊర్వశి, మేనక పేర్లున్న తాళపత్రంతో స్టైలిష్‌గా కనిపించిన నరేశ్ లుక్ ఆకట్టుకుంది. ఆకాశంలో అప్సరసలు విహరిస్తున్న ఈ పోస్టర్, ఒక సరికొత్త కాస్మిక్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతోందనే సంకేతాలిచ్చింది.

అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ పతాకాలపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నరేశ్, వెన్నెల కిశోర్, శ్రీనివాస్ రెడ్డి, మురళీధర్ గౌడ్ వంటి ప్రముఖ హాస్యనటులు కీలక పాత్రల్లో నటిస్తుండటంతో థియేటర్లలో నవ్వులు ఖాయమనిపిస్తోంది. రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. చోటా కే ప్రసాద్ ఎడిటర్‌గా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. భారీ తారాగణం, అనుభవజ్ఞులైన సాంకేతిక బృందంతో వస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి.

